# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 17-12-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా వికసిత్ భారత్ – రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ) బిల్లు రూపొందించినట్లు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.**

2. **శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు స్టైఫండ్‌ను 12 వేల 5 వందల రూపాయలకు పెంచుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**

3. **ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 5వ కలెక్టర్ల సదస్సు ఈరోజు, రేపు జరగనుంది.**

4. **తెలంగాణలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఈ రోజు జరగనున్నాయి.**

5. **రానున్న రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగసావమ్యం – పిపిపి విధానం పెను విప్లవాన్ని సృష్టించబోతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.**

============================

వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా వికసిత్ భారత్ – రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ) బిల్లు రూపొందించడం జరిగిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. లోక్ సభలో ఆయన నిన్న ఈ బిల్లు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. ఈ బిల్లుతో గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యంలేని శ్రామికుల కుటుంబాలకు ఏడాదికి 125 రోజుల వేతనంతో కూడిన ఉపాధికి హామీ లభిస్తుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకానికి 8 లక్షల 53 వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని, పని దినాలు 125 రోజులకు పెంచడం వల్ల ప్రభుత్వం లక్ష 51 వేల కోట్లు అదనంగా కేటాయిస్తున్నట్లు వెల్లడించారు.

---------------------------

శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు స్టైఫండ్‌ను 4 వేల 5 వందల నుంచి 12 వేల 5 వందల రూపాయలకు పెంచుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరి ఎపిఎస్‌పి బెటాలియన్ పెరేడ్ గ్రౌండ్‌లో నూతనంగా ఎంపికైన కానిస్టేబుళ్లకు నియామకపత్రాలు పంపిణీ కార్యక్రమం నిన్న నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సుపరిపాలన శాంతి భద్రతలతోనే

సాధ్యమన్నారు. ప్రజలందరికీ రక్షణగా ఉండే ఏకైక వ్యవస్థ పోలీసు వ్యవస్థ అని పేర్కొంటూ..

వాయిస్...30 సెకన్లు

అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో కానిస్టేబుళ్లు మూల స్థంభాలని పేర్కొన్నారు. క్రమ శిక్షణ నైతిక విలువలు పోలీసులకు చాలా కీలకమన్నారు. ఖాకీ డ్రస్ సమాజానికి రక్షణ కవచంగా ఉండాలని వెల్లడించారు.

---------------------------

రానున్న రోజుల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగసావమ్యం – పిపిపి విధానం పెను విప్లవాన్ని సృష్టించబోతుందని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో నిన్న నిర్వహించిన పాత్రికేయుల సమవేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజారోగ్యాన్ని, విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని 10 వైద్య కళాశాలలను పిపిపి విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. నీతి ఆయోగ్ ఈ విధానాన్ని అమలు చేయడంలో ఇబ్బంది లేదని స్పష్టం చేసిందని పేర్కొంటూ..

వాయిస్..25 సెకన్లు

---------------------------

తెలంగాణలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఈ రోజు జరగనున్నాయి. ఈరోజు 182 మండలాల్లో ఏకగ్రీవాలు మినహా 3 వేల 752 గ్రామ పంచాయతీల్లో సర్పంచి స్థానాలకు, 28 వేల 410 వార్డులకు ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించనుంది.

---------------------------

అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో 5వ కలెక్టర్ల సదస్సు ఈ రోజు, రేపు జరగనుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరగనున్న ఈ సదస్సులో సుపరిపాలన, సుస్థిరాభివృద్ధి, సంక్షేమం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించనున్నట్లు అధికారులు వెల్లడించారు. వృద్ధి, పెట్టుబుడులు, పి-4 విధానంపై సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. రేపు ప్రధానంగా శాంతిభద్రతలపై చర్చ జరగనుందన్నారు. ఈ సదస్సులో అన్ని జిల్లాల కలెక్టర్లతో పాటు ఎస్పీలు పాల్గొననున్నారని తెలిపారు.

---------------------------

భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ ఏర్పాటు చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం -టిటిడి పాలక మండలి ఆమోదం తెలిపింది. టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు అధ్యక్షతన తిరుమలలో టిటిడి పాలకమండలి సమావేశం నిన్న జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను పాలకమండలి తీసుకుంది. సమావేశం అనంతరం టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ.. ముంబైలో 14 కోట్ల 40 లక్షల రూపాయలతో శ్రీవారి ఆలయం నిర్మిస్తున్నట్లు చెప్పారు. తిరుమలలోని రహదారులకు శ్రీవారి నామాలతో పేర్లు పెట్టాలని నిర్ణయించినట్లు పేర్కొంటూ..

వాయిస్.. 27 సెకన్లు

---------------------------

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రాబ్యాంకు వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య వర్ధంతి ఈరోజు. 1880 నవంబర్ 24న కష్ణాజిల్లా గుండుగొలను గ్రామంలో జన్మించిన ఆయన... గాంధీజీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యానంతరం పార్లమెంటు సభ్యునిగా, మధ్యప్రదేశ్ గవర్నర్‌గా వ్యవహరించారు. తెలుగు భాషాభివృద్ధికి ఇతోధికంగా కృషిచేశారు. 1959 డిసెంబర్ 17న ఆయన తుదిశ్వాస విడిచారు.

---------------------------

భారత్ పర్యటనలో భాగంగా దక్షిణ ఆఫ్రికా, భారత్ క్రికెట్ల జట్ల మధ్య 4వ టి 20 మ్యాచ్ ఈ రోజు జరగనుంది. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో లోని భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి ఏకనా స్టేడియంలో సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది.

---------------------------

రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల 500 ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 3 లక్షల 96 వేల 854 మంది రైతుల నుంచి 25 లక్షల 4 వేల టన్నుల ధాన్యం సేకరించినట్లు ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. 3 లక్షల 79 వేల 538 మంది రైతులకు 5వేల 682 కోట్ల 77 లక్షల రూపాయలను నేరుగా వారి అకౌంట్లలో జమ చేశామని ఒక ప్రకటనలో తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య, తూర్పు దిశగా గాలులు వీస్తున్నాయని అమరావతి లోని భారత వాతావరణం కేంద్రం తెలిపింది. వీటి ఫలితంగా రాష్ట్రంలోని ఉత్తర కోస్తా, యానాం, దక్షిణ కోస్తాల్లో ఈరోజు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణం కేంద్రం అధికారి ఎల్. నారాయణ పేర్కొన్నారు. కనిష్ట ఉష్ణోగ్రతలు ఒకటి, రెండు చోట్ల సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ తక్కువగా నమోదయ్యే అవకాశముందని పేర్కొంటూ..

..వాయిస్.. 30 సెకన్లు

తెలంగాణలో ఈ రోజు పొడివాతావరణం ఉండే అవకాశం ఉందని హైదరాబాదు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్” మనసులోని మాట కార్యక్రమం 129వ సంచిక ఈనెల 28వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. “మన్ కీ బాత్” కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు 26వ తేదీ వరకు పంపవచ్చు.

======================